స్కెచ్ :-

# "మారిపోయిన మేష్టారు"

తూములూరి పార్థసారధి

నమస్కారం మేష్టారు! మేష్టారూ నమస్కారం- మేష్టారో, మిమ్మల్నే నమస్కారమండోయ్

మీరు తెలుగు మేష్టారుకదూ- చాలా మారిపోయారండి: ఎంతగానూ మరీనూ- నాకు బాగా తెలుసండీ ఏంటో తెలుసా అయ్యా? చిన్నప్పుడు మా నాయనమ్మ, అంటే మా నానమ్మ ఉందిచూసారూ, వేలెడు ముడీ- గోచిపోసి చీరకట్టేది- ఆమేనండీ బళ్ళో వేస్తానన్నది మనూరుంది కదండీ-మీకు బాగా జ్ఞాపకం ఉండి వుండాలి- పటికాడదిబ్బ- దానికి కొద్దిగా పక్కగా సింత సెట్టూ, దాటితోపూ ఉన్నాయి. మరే అక్కడేనండి మా గుడిసె ఉండేది- మా నాయనమ్మా మిమ్ముల నుగురించే మహా మంచిగా సెప్పేది

"ఓరీ సిన్నోడా! జాపనయ్య గారు యెంతమంచోడూ; ఆయన సెప్పినట్టు బుద్ధిదగ్గరటా పెట్టుకుని సదువుకో" అనేదండీ చచ్చిపోయి పలోకం కెళ్ళిందోగాని

అన్నట్టు మాష్టారూ, మీనామధేయం పరంధామయ్యకదూ! భలే ఎంతగా మారారూ-చెప్పలేనంతగా అసలు పోల్చుకోనేలేదు సుమా- మీ పాంటూ, ఫుల్ షర్టూ- అందులో యిన్ షర్ట్ కూడా వేసారాయె-కనుక్కోలేకపోయా

నమ్మండీ, నమ్మకపోండీ ముక్కుమీద నూటికి నూరుపాళ్ళూ వేలేసుకోలేద డీ- అయ్యా క్లాసులో రెండు గది తలుపుల మధ్యగా, మరే, మీరు ఆరోజుల్లో నిల్చునే వారండీ- అప్పుడే మీరు నశ్యం పీలుస్తుంటే, కొత్తకాబోలు మీకు, తుమ్ములు తమకన్నా నాకే ముందుగా వచ్చేశాయండి. చిత్రం నాకు సార్థకనామధేయం మీరేకదండీ కట్టబెట్టారు మీకు జ్ఞాపకం లేదేమో, బహుశా, పోన్లెండి. నాకు తెలుగా "అమ్మ పుట్టిల్లు, మేనమామ దగ్గరా" అంతేగాకుండా మీ మహిమరుగాను చూసి అప్పుడప్పుడూ లెక్కలసార్ 3/5 భిన్నాన్ని శాతంలోకి మార్చి 75 శాతం వుందని ఖచ్చితంగా లెక్కకట్టి మరీ చెప్పాండేవారు మేము అంటే అయిదో క్లాసులో ఉండే పదిమంది పిల్లలం పకాలున పొట్టచెక్కలయ్యేటట్లునవ్వే వారమండి-"మాష్టారూ, మొహం చిన్నబుచ్చుకున్నారేం? మిమల్ని చూసికాదులెండి మీ మొహం చూసి యెవరు నవ్వగలరు చెప్పండి. అసలు కారణం చెప్తాను సావధానంగా వింటారుకదూ! ఇకవినండి- మా లెక్కల టీచరు లెక్కకట్టి చెప్తావుంటేనండీ, మీ నెత్తి మీదపిలక ఎడ్వాతిక భాగం అటూ ఇటూ సింపుల్ పెండ్యులం లా ఆసిలేటు అవుతూ ఉండేది. అందుకేనంటా. మనలో మాటగాని సారూ, అందులో పూజ్యులూ శ్రీశ్రీశ్రీ మిమ్మల్ని అట్లా వెక్కిరించడం యేం భావ్యం! సరే-ఏదో రౌడీవెధవలు ఒక్కళ్ళో ఇద్దరో, ఆ పదిమందిలో చేస్తూపోతూవుంటే నాలుగు చివాట్లు పెట్టేవాళ్ళం ఆ పోకిరీవెధవలను మీరు 'మానీటర్' లుగా చేసి మాకెంత ద్రోహం చేసారు? సరేలెండి. గతంనాస్తి నేను ముందుగానే పరిస్థితిని వూహించాలెండి, ఎందుకో చెప్పమంటారా?

మీ అమ్మాయుంది కదూ, విశాలాక్షి, యెవరూ, ముక్కు నిండా చీమిడి కారుతుంటే గౌనుతో తుడుచుకుని మీ దగ్గరికి 'డాడీ' అంటువచ్చేది ...ఆ...ఆ...ఆ... ఆసదరు చిరంజీవి మీ పుత్రికారత్నాన్ని పాపం వాళ్ళు భుజాలమీద కెత్తుకుని వూరేగించుకుంటూ గుడికి తీసుకెళ్ళేవారు ఆ మీ ప్రియతమ శిష్యులిద్దరులోనూ కూడా పండితోత్తముల్లా వాగ్వివాదాలు జరిగేవి- మీ చిరంజీవి విశాలాక్షిని తీసుకుని విద్యాలయానికెళ్ళాలా? లేకపోతే శివాలయానికా? అని విపరీతంగా సందేహ మొచ్చేది కాని తీర్చేదెవరు? చెప్పడి. కాని ఒక్కటిమాత్రం నిజమని అందరం ఒప్పుకుని తీరాల్సిందే. ఒకడికి శివుడంటే భక్తి. మరొకడికి విష్ణువుమీదవుండే భక్తి.

[తరువాయి 14వ పుటలో]

## మారిపోయిన...

[8 వ పుట నుండి]

అనితరసామాన్యము- అయ్యా, మీ శిష్యులమీద మీకుండే వాత్సల్యాన్ని గురించి యేం చెప్పమంటారూ? అందుకే మీ ప్రియశిష్యులను శిష్యరత్నములను ఏకవచనంతో సంబోధిస్తున్నానని మరోలా భావించకదూ! ఇంకపోతే శివాలయాన్నే యెక్కువగా దర్శించేవారండీ ఎట్లాగయినా మీశిష్యులాయె! మీ బుద్ధులే వాళ్ళకూ కూడా వంటబట్టాయ్-

"బాబ్బాబూ, గురువుగారూ?" పోతున్నారా. కొద్దిగా నామాట లకూడా సరిగ్గాఆలకించిమరీపోండి,

ఈ మధ్యన తమరు సిగరెట్లు కూడాకాలుస్తున్నారట, తెగ. మొన్న ఒకమిత్రుడుకన్పించి అన్నాడే అనుకోండి. తొందరగా నమ్మలేకపోయా- ఇంకోడుకూడా అట్లాగేనని సవివరంగా తమవృత్తాంతాన్ని గురించి మనవిచేసాడండీ... మొట్టమొదటవిశ్వసించలేదు-నమ్మకుండా వుండలేకపోయాను- హోటల్స్ కూడా తెగ వెడుతున్నారుటగా ఏంచోద్యం, యేంచోద్యం! ఈ రోజుకు సుమారుగా వారం రోజులక్రిందట సెకండ్ షోకి మావాడొన్నే థియేటర్ దగ్గర తమ దర్శనమయిందట ఎంత పుణ్యం చేసుకున్నాడు మావాడు నిజంగా అదృష్టముంటే వాడిదేనండి అదృష్టం. ఇది యెంత వరకు నిజమో వ్యాఖ్యానిస్తారా?

పదురోజుల క్రిందట ఏడుస్తూ మొహంపెట్టి మాయింటికొచ్చాడు నాకు బాగా తెలిసిన స్నేహితుడు వాడి ఏడుపుచూసి నేను కూడా అయిదునిమిషాలకైన అరసెకండు వరకు పగలబడేట్టట్టూ ఏరి యేడ్చేశా! నావంటి "a friend in need is a friend indeed" అనుకునే వాళ్ళు యీలోకంలో యెంత మంది వున్నారో చెప్పండి! మీరు సహృదయులయితే.

ఇంక మావాడు చెప్పిన విషయాన్ని బట్టి ఆలోచించుకుంటే మీరు పూర్తిగా మారిపోలేదనడానికి యెవడికి దమ్ములుంటాయో చెప్పమనండి చూద్దాం అసలు సంగతి చెప్తాను

సదరు, పూజ్యులు మీ రానాటి ఇంటర్వ్యూకొచ్చారుట- క్రాఫింగ్ పెంచారుట- కొత్తిమీరకట లాంటి యిదివరకటి పిలక కాస్తా అదృశ్యమైపోయిందట ఇంకా ఇట్లాగే, యెట్సెట్రా, ఎట్సెట్రా, యెన్నెన్నో అన్నాడు మావాడు- నా సందేహాన్ని నివృత్తి చేసుకొనటంకోసం ఆస్నేహితుణ్ణి గుచ్చి గుచ్చి మరీమరీ అడిగాను.

ఆయన యెవరు ఎట్లా గుంటాడు అని

వాడి సమాధానంవిన్నతర్వాత మీరేనని ఖాయపరచుకున్నాను

ఇంకోకొంగ్రొత్త విషయం యీ మధ్యనే బాజాగా వెలువడింది- ఇంట్లో అంతా టేబుల్ మీల్స్ అట! మీ శ్రీమతిగారు మహిళాసమాజంలో సభ్యురాలుగా చేరిందనీ, ఆమె వేషభాషలలో కూడా మార్పొందనీ తెలిసింది- ఇదంతా విచారించిచూస్తే మానానమ్మ చచ్చేదాకా మిమ్మల్ని గురించే చెప్పే యీక్రింది మాట నాబుర్రలో మెరుపులా మెరుస్తోంది

"బాబుగారికి మంచి భవిష్యత్తువుందని" అనే ఆమె ఆశీర్వచనం

సరేగాని సారూ! క్రితంనెలలో మద్రాసుపనిమీద వెళ్ళాను- మీరు అక్కడకూడా కనిపించారే! మీరేదో సినిమాలలో పాటలువ్రాసి నలుగురి మెప్పు సంపాదించుదామనే ప్రయత్నంలో అక్కడికి వేంచేసినట్లు తెలిసినవాళ్ళద్వారా చూచాయగా తెల్సింది. చివరకి అది 'ఉత్తదే'నని చెప్పారెవరో-

పాపం మీరు పడ్డ శ్రమకెంతో జాలికలిగింది -ఏంచెయ్యగలను, చెప్పండి- మనస్సులోనే సానుభూతిని తెల్పుకున్నా- ఒకవేళ యెదురుపడి యేమన్నా మాట్లాడదామంటే యిదివరకటిమాదిరిగా కాక చాలా ముభావంగా వుంటున్నట్టు తెలిసింది ఎంతగానో మారిపోయారన్నారు. మిమ్మల్ని గురించి పొగడుతూ, యేదో కొద్దిమంది-

మేష్టారూ! మిమ్మల్నే,

.............

మేషారూ!!

ఇక మీరు పలకరు- ఛేజ్ బాగావచ్చింది- నిజంగా "మారిపోయిన మాషారే"!!

నమస్కారమండీ-

సెలవు తీసుకుంటా- వస్తాను-

గృహవాస్తు

ఉచితసలహాలు పొందండి సమస్త గృహవాస్తుదోషములకు ఈక్రిందివారిని సంప్రదించండి

బా॥ సుబ్రమణ్యము
చుక్కాని సంపాదకులు.

Phone: 43173.